విచారణ చేపట్టిన కాంప్లెక్స్ హెచ్ఎం

విచారణ చేపడుతున్న కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్

దస్తురాబాద్, ఏప్రిల్ 10 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం దేవుని గూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయుడు పో శెట్టి ఈ నెల 8వ తేదీన ఉదయం 7.45 గంటలకు తెరవాల్సి ఉండగా 8.23 వరకు పాఠశాల తెరుచుకోలేదు. ఈ నెల 9వ తేదీన తెర్చుకోని బడి అని నమస్తే తెలం గాణలో ప్రచురితమైన కథనానికి కాంప్లెక్స్ హెచ్ఎంటీ గంగాధర్ స్పందించారు. బుధవారం దేవునిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించి, విచారణ చేపట్టారు. నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని సూచించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయుడు పోశెట్టికి త్వరలో మెమో జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

ఎట్టకేలకు ఎమ్మార్సీకి కరెంట్

దస్తురాబాద్ : మీటర్‌ను బిగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

దస్తురాబాద్, ఏప్రిల్ 10 : కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ కింద ప్రత్యేక నిధులు రూ.31 లక్షలు కేటాయించి అన్ని సౌకర్యాలతో మండల విద్యా వనరుల కేంద్ర భవనాన్ని నిర్మించారు. ఈ నెల 5వ తేదీన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన ఎమ్మార్సీలో పరిశుభ్రత కరువు కథనానికి అధికారులు స్పందించారు. తాత్కలిక సిబ్బందిని నియమించి వారు విధులు నిర్వహించాలంటే అందులో విద్యుత్ సౌకర్యం, కనీసం కంప్యూటర్ కూడా లేదు. నూతన విద్యుత్ మీటర్‌కు డబ్బులు చెల్లించగా బుధ వారం విద్యుత్ మీటర్‌ను బిగించి సౌకర్యాన్ని కల్పించారు.ఎమ్మార్సీకి ఎట్టకేలకు కరెంట్ రావడంతో ఉపాధ్యాయులు, సీఆర్పీ, ఐఆర్పీలు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు అటెండర్, శాశ్వత సిబ్బందిని నియమించి భవనాన్ని పూర్తిగా వినియోగంలోకి తీసుకరావాలని స్థానికులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

అంబేద్కర్ చూపిన బాటలో నడువాలి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 10: అంబేద్కర్ చూపిన బాటలో నడువాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని సాలేవాడ(కే) గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, నాయకులు బలిరాం, సల్గర్ రవీందర్, భరత్, హరిత, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్: ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్ రూరల్ : ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ గౌస్ ఆలం, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ముస్తాబైన ఈద్గా మైదానాలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 10 : నిర్మల్‌లోని ఈద్‌గాంలోని ఈద్గాను బుధవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, డీఎస్పీ గంగారెడ్డిలు సందర్శించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా నిర్మల్ పట్టణంతో పాటు చుట్టూపక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు చేసేందుకు ఈద్గాకు వస్తుంటారని మున్సిపల్ ఆధ్వ ర్యంలో విద్యుత్, శానిటేషన్, తాగునీరు, టెంట్ వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్య లు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణు, తారక వాణీరఘు, అబ్దుల్ మతిన్, అన్వర్ పాషా, రాజు, శివ తదితరులున్నారు.

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 : ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థ నల కోసం ఈద్గాకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపడు తున్నామని సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఈద్గా మైదా నంలో ఈద్ నమాజ్ ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలిం చారు. ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు.

ముథోల్, ఏప్రిల్, 10 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముథోల్‌లోని ఈద్గాను బుధవారం ఎస్సై సాయికిరణ్ పరిశీలించారు. రంజాన్ సందర్భంగా ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఇబ్బందుల కలగకుండా చూడాలన్నారు. ఈద్గా వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ యన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని ఈద్గా మైదానంలో మైనార్టీ సోదరులకు ప్రార్థనలో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లను ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్ కార్యకర్తలతో కలిసి పరిశీలిం చారు. మున్సిపల్ అధికారులతో చర్చించి ఈద్గా మైదా నంలో చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీ శారు.

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగను పురస్కరించుకొని హీరాపూర్ ఈద్గావద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధ వారం ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఈవో సంజీవరావ్‌తో పాటు ముస్లిం నాయకులు పరిశీలించారు. ఈద్గావద్ద ముస్లింలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ఈద్గా కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ మౌలానా, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానీబేగ్, మండల మాజీ కోఆ ప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, ఎండీ జహీర్, అమ్జద్, సుఫియాన్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఉట్నూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థి

ఉట్నూర్, ఏప్రిల్ 10 : ఉట్నూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు షేక్ హైమద్ సతీమణి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్సీ దండె విఠల్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుపరా మర్శించారు. వారి వెంట ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం, వైస్ ఎంపీపీ బాలాజీ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందు కూరి రమేశ్, నాయకులు భరత్ చౌహాన్, పుష్పా రాణి, సలీం ఉన్నారు.

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 10: లాల్‌టోకిడి గ్రామానికి చెందిన రాథోడ్ గణేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి పరామర్శించారు. ఆమె వెంట గ్రామస్తులు ఉన్నారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు

ఎదులాపురం, ఏప్రిల్ 10 : రంజాన్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మాసమైన రంజాన్‌లో నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను ప్రార్థించి ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని తెలిపారు. జిల్లాలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆ అల్లా యొక్క దీవెనలు ఎప్పుడు మీపై ఉండాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 10 : మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. రికార్డులను ప్రతి రోజు అప్‌డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సుమలత, మంగమ్మ, సత్తమ్మ, నర్మదలు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

తాంసి, ఏప్రిల్ 10 : ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అధికారులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావ్యవాణి సూచించారు. బుధవారం తాంసి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ రెడ్డితో కలిసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో స్వప్న శీల, మాజీ సర్పంచ్ తూర్పుబాయి యశ్వంత్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

12న ఉపాధి కూలీల జిల్లా సదస్సు

ఎదులాపురం, ఏప్రిల్ 10 : ఆదిలాబాద్‌లోని సీఐటీ యూ కార్యాలయంలో ఈ నెల 12వ తేదీన ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరామార్గాలపై జిల్లా సదస్సు నిర్వ హించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు లంకా రాఘవులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించడం లేద న్నారు. 15 వారాల పెండింగ్ బిల్లులు కూలీల ఖాతాలో వేయాలన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంట్రాములు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, సహాయ కార్యదర్శి ఆశన్న, నాయకులు భీంరావ్, మంజుల, పూసం సచిన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు రాఘవులు

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

బోథ్, ఏప్రిల్ 10: సొనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అనితాదేవి, హెచ్ఈ యశోద, సూపర్‌వైజర్ నర్సింహస్వామి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

తాంసి, ఏప్రిల్ 10 : జామిడి గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో మోహన్ రెడ్డి పరిశీలించారు. కూలీల వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం పొన్నారి గ్రామంలోని హరితహారం నర్సరీని పరిశీలించారు. మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బండి విజయ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 10 : నిర్మల్‌లోని శాంతినగర్ ఎంజేపీ గురుకుల పాఠశాలలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి మం దులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని నిర్వహించాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 10 : ఈ నెల 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపా రు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ సేవలను గుర్తించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

బీసీ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో సన్మానం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 10 : నిర్మల్ జిల్లా బీసీ విద్యార్థి సం ఘం ఆధ్వర్యంలో కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఉద్యోగాలకు ఎంపికైన సురేశ్‌యాదవ్, సుప్రియయాదవ్, తదితరులను సన్మా నిం చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పిండి శ్రీనివాస్ యాదవ్, మల్లేశ్, భీమేశ్, రాజు, అశోక్, రవి, చిన్నయ్య, లక్ష్మి, రాజమల్లవ్వ పాల్గొన్నారు.

కళారత్న పురస్కారం

సోన్, ఏప్రిల్ 10 : నిర్మల్ మండలం అనంతపేట్‌కు చెందిన యువ కవి, కళాకారుడు పోలీస్ భీమేశ్‌కు వెన్నెల డ్యాన్స్ అకాడమి వారు కళారత్న పురస్కారాన్ని మంగళవారం అందించారు. ఉగాదిని పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలోని భీమేష్ బహుముఖంగా చిత్రం, శిల్పం, సాహిత్యంలో చేస్తున్న కృషికి ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పురస్కారాన్ని జానపద కళాకారులు రెలరెల రవి, నాగలక్ష్మితో డ్యాన్స్ మాస్టర్ ధన్‌రాజ్‌లు అందించారు. ఈ సందర్భంగా భీమేశ్‌ని నిర్మల్ జిల్లా కవులు, కళాకారులు అభినందించారు.

వార్షికోత్సవ ఆహ్వానం అందజేత

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 10 : పెంబి మండల కేంద్రంలో గురువారం నుంచి నిర్వహిస్తున్న హరిహర దేవస్థానం 16వ వార్షికోత్సవ వేడుకలకు రావాలని కోరుతూ బుధవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోదరుడు అల్లోల మురళీధర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటి సభ్యులు నిర్మల్‌లో అందించారు. కార్యక్రమంలో పాకాల రాంచం దర్, వీడీసీ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, సుదాకర్‌గౌడ్, శంకర్ ఉన్నారు.

ఉరేసుకొని ఆత్మహత్య

తానూర్, ఏప్రిల్, 10 : మండల కేంద్రానికి చెందిన అవదూత్‌వార్ లచ్చిరాం (59) బుధవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. ఎస్ఐ లోకం సందీప్ తెలిపిన వివరాల ప్రకారం..లచ్చిరాం బోధకాల వ్యాధితో, సర్జరీ అయిన కాళ్లనొప్పులు భరించ లేక వేప చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడి భార్య గంగాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరికి ఐదు నెలల పాటు జైలు శిక్ష

ఎదులాపురం, ఏప్రిల్ 10 : ఆదిలాబాద్‌లోని సుందరయ్య నగర్‌కు చెందిన మహ్మద్ హఫీజ్, లావ్‌నే సుభామ్ కొద్ది రోజు లుగా దేశీదారు విక్రయించడంతో ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ వారికి ఐదు నెలల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. వారిని జిల్లా జైలుకు తరలించారు.

గ్రోమోర్ కేంద్రం ప్రారంభం

కడెం, ఏప్రిల్ 10 : మండలకేంద్రంలో నూతనంగా గ్రోమోర్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రోమోర్ ఏరియా బ్రాంచ్ మేనేజర్ బాను ప్రకాశ్ తెలిపారు. గత పదేళ్లుగా ఈ ప్రాంత రైతులకు గ్రోమోర్ ద్వారా సేవలందించగా, ప్రస్తుతం ఈ సేవలను మరింత అభివృద్ధి చేసేందుకు కడెం మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపీపీ అలెగ్జాండర్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

13న గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనం

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 10: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనం విజవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోగల ప్రవీణ్, సయ్యద్ జావిద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు దేవన్న, నారాయణ, రాజు, సుధాకర్, నసీర్, నవీన్, హంసరాజ్, స్వప్న, యోగా లక్ష్మి, సోనిక తదితరులు పాల్గొన్నారు.

దేశీదారు పట్టివేత

భీంపూర్, ఏప్రిల్ 10 : భీంపూర్ పోలీసులు బుధవారం తెల్లవారుజామున కామట్‌వాడ, ధనోరా గ్రామాల్లో దేశీదారు పట్టుకున్నారు. కామట్‌వాడలో బాజీరావు వద్ద 55 దేశీదారు సీసాలు , ధనోరాలో మురళి వద్ద 12 సీసాలు మొత్తంగా రూ. 3,590 ల విలువ చేసే దేశీదారు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

నార్నూర్, ఏప్రిల్ 10 : గాదిగూడ మండలం చిత్తగూడ, కునికసా, కౌటల గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. చిత్తగూడకు చెందిన టేకాం మారుతి, మడావి లచ్చు, కునికసాలో మడావి జంగు, కౌటలో హెరెకుమ్ర దాదిరావు వద్ద 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మహేశ్ తెలిపారు. దీని విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

ఏడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

జైనథ్, ఏప్రిల్ 10 : జైనథ్, బేల మండలాల్లోని పెన్‌గంగ పరివాహక ప్రాంతాల్లో బుధవారం జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్ఐ పురుషోత్తం సిబ్బందితో కలిసి ఏడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు ఎలాంటి అనుమతులు లేనందున వాటిపై తగుచర్య గురించి తహసీల్దార్‌కు జరిమానా కోసం పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా కౌట గ్రామ శివారులోని ఇసుక డంపును, మైన్స్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి ఇసుక ట్రాక్టర్లను పరిశీలించి వాటిపై మైన్స్ అధికారులు జరిమానా విధించారు.

షీటీం విధులు, సైబర్ క్రైంపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 10 : ఆదిలాబాద్‌లోని పొచ్చెర హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు షీటీం విధులు, సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం బృందం ఇన్‌చార్జి సుశీల, సత్యమోహన్ మాట్లాడుతూ ఎవరైనా పోకిరీలు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన, వెంటపడి వేధించిన వెంటనే షీ టీం 8712659953 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. మైనర్ బాలికల పెండ్లిలు ఎక్కడైనా జరిగిన చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయాలని సూచించారు. ఓటీపీ చెప్పాలని, బ్యాంకు డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ నంబర్ 1930కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగొంది అటవీ ప్రాంతంలో నిప్పంటుకుంది. వేసవి కాలం దృష్ట్యా చెట్ల ఆకులు రాలి నేలపై ఉండడంతో అగ్ని పాకుతూ పోయింది. – ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్

అటవీ ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదం

ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

పెంబి, ఏప్రిల్ 10 : ప్రాథమిక హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యం రఘు అన్నారు. బుధవారం కోశగుట్ట, పెంబి గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టిక, వంటశాలను పరిశీలించారు. కోశగుట్ట ఆశ్రమ పాఠశాలలో హాజరు పట్టికలో కంటే హాస్టల్ హాజరు పట్టికలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పాఠశాలకు వెళ్లకుండా హాస్టల్‌లో విద్యార్థులు ఎవరైనా ఉన్నారా సిబ్బందిని అడుగగా అందరూ పాఠశాలకు వెళ్లినట్లు తెలిపారు. కోశగుట్ట హాస్టల్ హాజరు పట్టికలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వేసి సరకులు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. అలాగే మెనూ ప్రకారం మధ్యాహ్నం విద్యార్థులకు కోడిగుడ్డు అందిచలేదని తెలిపారు. హాస్టల్ నిర్వాహకంపై నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రికార్డులను పరిశీలిస్తున్న ముత్యం రఘు

పొరదేవికి సేవాలాల్ దీక్షాపరుల పాదయాత్ర

సేవాలాల్ దీక్షాపరుల పాదయాత్రను ప్రారంభించిన దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్

నార్నూర్, ఏప్రిల్ 10 : మండలంలోని కొత్తపల్లి(హెచ్)సేవాలాల్ మహారాజ్ జాతీయ దీక్ష భూమిలో బుధవారం ఉమ్మడి జిల్లాలోని నలుమూలల ప్రాంతాల నుంచి సేవాలాల్ దీక్షాపరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీక్ష గురువు ప్రేమ్‌సింగ్‌మహారాజ్ ఆశీస్సులతో సేవాలాల్ సంకల్ప పాదయాత్రను ప్రారంభించారు. కొత్తపల్లి నుంచి మహారాష్ట్రలోని పొరదేవి దేవస్థానం వరకు కాలినడకన బయలుదేరారు. ఇక్కడ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, మాజీ సర్పంచులు చౌహాన్ దిగంబర్, రాథోడ్ రామేశ్వర్ ఉన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆకుల కార్తీక్

నిర్మల్ టౌన్, ఏప్రిల్10 : బీజేపి బీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నిర్మల్‌కు చెందిన ఆకుల కార్తీక్‌ను నీయమించినట్లు జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆకుల కార్తీక్‌ను బీసి మోర్చ గుర్తించినందుకు ఆయన పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.ఆకుల కార్తీక్‌ను ఘనంగా సన్మానం చేశారు.ఆ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రావురాంనాథ్,మెడిసెమ్మరాజు.రాజేశ్వర్‌రెడ్డి, అర్జున్, విలా స్,శ్రావణ్, సాయి తదితరులు ఉన్నారు.

నీటిఎద్దడి లేకుండా చూడాలి

హాజరైన కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 10 : వేసవికాలంలో నీటిఎద్దడి లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన వీసీలో జిల్లా కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్, అదనపు కలెక్టర్లు కిశోర్‌కుమార్, పైజాన్‌అహ్మద్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ ఎండకాలం కావడంతో ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. ఇప్పటి వరకు తీసుకన్న చర్యలు భవిష్యత్‌లో తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాకు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష చేసిన సీఎస్ కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీసీలో అధికారులు రవీందర్‌రెడి, నందిత, విజయలక్ష్మి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలుంటే దృష్టి తీసుకురావాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 10 : గ్రామాల్లో నీటి సమస్యలుంటే అధికారుల దృష్టి తీసుకురావాలని మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం బాబ్జిపేట్ గ్రామంలో ఎంపీడీవోతో కలిసి పర్యటించారు. మండలంలో ఇప్పటి వరకు గ్రామాల్లో నీటి సమస్య లేదన్నారు. నీటి సమస్య ఏర్పడితే మోటర్లు వేయాలని, ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సాయిప్రసాద్, కార్యదర్శి ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

లక్ష్మణచాంద, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలోని లక్ష్మణచాందలో బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దన్నారు. ఇందులో ఏఈవో ఉమామహేశ్వరీ, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED